# తెలుగు పాశురాలు

**తెలుగు సేత:  సురేశ్ కొలిచాల**

స్వరరచన: శారదా మురళి

# పాశురం-1

**రాగం: నాట** **తాళం: ఆది**

మార్గశిర మాసం  మదినిండు వెన్నెలవేళ

నీరాడ పోవుదము  నెమ్మిక నెలతల్లారా

చెన్నుని చూడగ  చెలువపు కన్నియలారా

కూరిమి నగవులు చిందే  నందగోప కొమరుని

ఏనాటి ఫలమో  యశోదా కిశోరుడే

నీలమేఘశ్యాముడట  నిఖిలాండ కర్తయట

నారాయణుడు తానే  భువికేతెంచెనట

ఆతని సన్నిధి చేర్చే  పావన వ్రతము సేయ!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**మార్గ_ళి తింగళ్ మదినిఱైంద నన్నాళాల్;**

**నీరాడ పోదువీర్! పోదుమినో, నేరి_ళైయీర్!**

**సీర్మల్గుం ఆయ్ పాడి చెల్వ చిఱుమీర్గాళ్!**

**కూర్వేల్ కొడుందొ_ళిలన్ నందగోబన్ కుమరన్,**

**ఏరార్న్ద కణ్ణి యసోదై ళళం సింగం,**

**కార్మేని చెంగణ్ కదిర్మదియం పోల్ముగత్తాన్**

**నారాయణనే, నమక్కే పఱైదరువాన్,**

**పారోర్ పుగ_ళ పడిందేలోరెం పావాయ్.**

# పాశురం-2

**రాగం: గౌళ** **తాళం: మిశ్రచాపు**

నీరజ నేత్రులారా! నిత్యం మన నోముకై

చెయ్యందగు విధులన్నీ చెవియొగ్గి వినరమ్మా!

క్షీరాబ్ధి శయనించు పరమాత్మ మది దాల్చి,

తెలి వెన్న పాలు విడిచి, తెలవారే నీరాడి

కాటుకను వర్జించి, విరిదండలు విస్మరించి

కల్లరి పనులు మాని, గరిమతో భాషించి

దానమ్ము ధర్మములు మోదమ్మున ఒనరించి

విధి దెలిసి రారమ్మా విలువైన వ్రతముసేయా!

**తమిళ మూలం తెలుగులిపిలో:**

**వైయతు వా_ళ్ వీర్గాళ్! నాముం నం పావైక్కు**

**సెయ్యుం గిరిసైగళ్ కేళీరో! పాఱ్కడలుళ్**

**పైయ తుయిండ్ర పరమన్ అడిబాడి,**

**నెయ్యుణ్ణోం; పాలుణ్ణోం; నాట్కాలై నీరాడి**

**మైయి టె_ళుదోం; మలరిట్టు నాం ముడియోం;**

**సెయ్యా తనసెయ్యోం; తీక్కుఱళై సెండ్రోదోం;**

**ఐయముం పిచ్చైయుం ఆందనైయుం కైగాట్టి**

**ఉయ్యుమా ఱెణ్ణి ఉగందేలోరెం పావాయ్.**

# పాశురం-3

**రాగం: ఆరభి** **తాళం: ఆది**

మూడు లోకాలనెల్ల ముచ్చటగా కొలిచినట్టి

నారాయణు దలచి నదీస్నాన మాచరించ

కలతలన్ని తీరిపోయి నెల మూడు వానలు కురుయు

ఏటి నీరు పారంగ పంట చేలు ఊగంగ

తమ్మిపూల తేనెద్రావి తనివితీరు తుమ్మెదలు

పొదుగులను అంటినంత పొంగారు క్షీరములు

కామితమే తీర్చి, కోరిన సిరులే కూర్చే

నారాయణ వ్రతము సేయ రమణులంత రారమ్మా

**తమిళ మూలం తెలుగులిపిలో:**

**ఓంగి ఉలగళంద ఉత్తమన్ పేర్పాడి**

**నాంగళ్ నం పావైక్కు శాట్రినీర్ ఆడినాల్,**

**తీంగిండ్రి నాడెల్లాం తింగళ్ ముమ్మారి పెయ్దు**

**ఓంగు పెరుంజెన్నె లూడు కయల్ ఉగళ**

**పూంగువళై పోదిల్ పొఱివండు కణ్బడుప్ప,**

**తేంగాదే పుక్కిరుందు శీర్ తములైబట్రి**

**వాంగ కుడం నిఱైక్కుం వళ్ళల్ పెరుం పశుక్కళ్**

**నీంగాద సెల్వం నిఱైందేలో రెంబావాయ్.**

# పాశురం-4

**రాగం: వరాళి** **తాళం: ఆది**

ఆది మూర్తివే కన్నా ఉండనీ అండ మాకు

కడలిలో మునిగి కబంధమే గ్రోలి తేలి

నీరదాకారుడై నీలదేహమై పైకెగసి

మేఘమై మెరవగా పద్మనాభు చక్రమేపోలి

ఉరుములే ఉరముగా శంఖ నాదమై తోచె

హరిధనువు శార్ంగమ్ము సంధించు శరములవోలె

వాన చినుకులనే ఇలపై కురిపించు మాకై

మహితగల వ్రతము సేయ మగువలిటు రారమ్మా

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**ఆ_శి మ_శైక్కణ్ణా! ఒండ్రు నీ కైగరవేల్**

**ఆ_శియుళ్ పుక్కు ముగందుగొడ ఆర్తేఱి,**

**ఊ_శి ముదల్వన్ ఉరువం పోల్ మెయ్ కఱుత్తు**

**పా_శియం తోళుడై పఱ్పనాభన్ కైయిల్**

**ఆ_శిబోల్ మిన్ని, వలంబురిబోల్ నింఢ్ర దిరుందు,**

**తా_శాదే సార్ఙ్గం ఉదైత్త సరమ_శైబోల్**

**వా_శ ఉలగినిల్ పెయ్ దిడాయ్, నాంగళుం**

**మార్గ_శి నీరాడ మగి_ళందు లోరెంబావాయ్.**

# పాశురం-5

**రాగం: శ్రీ** **తాళం: ఆది**

మాయలే మండనములు మధురలో మాధవునికి

తోయజ నేత్రుడగు యమునా విహారికి

యాదవ కులమున బుట్టి దానవుల దర్పమణిచి

తల్లినే ధన్యజీవిగ తనియించు దామోదరుని

నిర్మల చిత్తమున పువ్వుల పూజించి

నోరార కీర్తించి మదిలోన ధ్యానించి

ఆజన్మ పాపములు అనలమగు భక్తిలో

దహియింప జేయుటకు దీక్షగొని రారమ్మా

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**మాయనై మన్ను వడ మదురై మైందనై,**

**తూయ పెరునీర్ యమునై తుఱైవనై,**

**ఆయర్ కులత్తినిల్ తోండ్రుం అణివిళక్కై,**

**తాయై కుడల్విళక్కం సెయ్ద దామోదరనై,**

**తూయోమాయ్ వందునాం తూమలర్ తూవిత్తొ_ళుదు**

**వాయినాల్ పాడి మనత్తినాల్ సిందిక్క**

**పోయ పి_ళైయుం పుగుదరువాన్ నిండ్రనవుం**

**తీయినిల్ తూసాగుం సెప్పేలోరెంబావాయ్**

# పాశురం-6

**రాగం: శంకరాభరణం** **తాళం: మిశ్రచాపు**

పులుగు గుమి కిలకిలలు మురహరుని కోవెలలో
వెలువడు ఘనశంఖపు పెనుఘోషలు వినలేదా?
ఓయమ్మ నిదురలేవమ్మా! తూరుపున తెలవారెనదే
దుష్ట శకటాసురు పూతనాదుల దునుమాడి
పాల కడలి పవళించు పరమాత్ము మేల్కొలిపే
మునియోగ గణములను మదిలోన స్మరియించి
హరినామ కీర్తనలు హృదయాన నాటుకొన
రంజిల్లు వ్రతము సేయ రయమున రారమ్మా!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**పుళ్ళుం సిలంబినగాణ్ పుళ్ళరైయన్ కోయిలిల్**
**వెళ్ళై విళిసంగిన్ పేరరవం కేట్టిలైయో?**
**పిళ్ళాయ్! ఎ_ళుందిరాయ్, పేయ్ములై నంజుండు,**
**కళ్ళ చగడం కలక్క_ళియ కాలోచ్చి,**
**వెళ్ళ తరవిల్ తుయిల్ అమర్న్ద విత్తినై,**
**ఉళ్ళత్తు కొండు మునివర్గళుం యోగిగళుం**
**మెళ్ళ ఎ_ళుందు అరియెండ్ర పేరరవం**
**ఉళ్ళం పుగుందు కుళిర్న్దేలో రెంబావాయ్.**

# పాశురం-7

**రాగం: భైరవి** **తాళం: మిశ్రచాపు**

కీచకీచమనుచు చాతక పక్షులెల్ల
చేసేటి కలరవము వినలేదా వెర్రిదానా!
కాసుల పేరులతో గలగలను కరములతో
వాసనల గుమగుమల కొప్పులతో కోమలులు
కవ్వముతో చల్లచిలికే సవ్వడులే వినలేదా?
నాయకుని మేల్ పట్టీ! నారాయణ మూర్తియగు
కేశవుని కీర్తించ నీ కింకా నిదురేలా?
తేజో విలాసినీ తెరువమ్మా వ్రతము సేయ!

తమిళ మూలం తెలుగు లిపిలో:

కీసు కీసెండ్రెంగుం ఆనైచ్చాదం గలందు
పేసినపేచ్చరవం కేట్టిలైయో?పేయ్ పెణ్ణే!
కాసుం పిఱప్పుం కలగలప్పక్కై బేర్తు
వాస నఱుం గు_ళల్ ఆయ్చ్చియర్ మత్తినాల్
ఓసై పడుత్త తయిరరవం కేట్టిలైయో?
నాయగపెణ్ పిళ్ళాయ్! నారాయణన్ మూర్తి
కేశవనై పాడవుమ్ మీ కేట్టే కిడత్తియో?
తేజముడైయాయ్! తిఱవేలో రెంబావాయ్.

# పాశురం-8

**రాగం: ధన్యాసి** **తాళం: ఖండచాపు**

తొలిపొద్దు పొడిచెను తెలిమంచు కరిగెను
నారాయణ వ్రతము నెరనమ్మి నోచుటకు
పోవలెను పదయనుచు పరువెత్తి వచ్చితిమి
నీ కొరకై వేచితిమి మేలుకొన జాగేల?
బాలా! లేవమ్మా పాడి భజించగ
కేశీ నిషూదనుని చాణూర మర్దనుని
దేవాధి దేవుని నీమాన సేవింప
వేదాల సారమగు వ్రతముసేయ రారమ్మా!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**కీ_ళ్వానం వెళ్ళేంఢ్రు ఎరుమై సిఱువీడు**
**మేయ్వాన్ పరందనగాణ్ మిక్కుళ్ళ పిళ్ళైగళుం**
**పోవాన్ పోగింఢ్రారై పోగామల్ కాత్తున్నై**
**కూవువాన్ వందు నింఢ్రోం కోదుగలముడైయ**
**పావాయ్! ఎ_ళుందిరాయ్ పాడి పఱైగొండు**
**మావాయ్ పిళందానై మల్లరై మాట్టియ**
**తేవాది తేవనై చెంఢ్రు నాం సేవిత్తాల్**
**ఆవావెన్ ఱారాయ్ందరుళేలో రెంబావాయ్.**

# పాశురం-9

**రాగం: హమీర్ కళ్యాణి** **తాళం: ఆది**

రతనాల మేడలో రాజిల్లు వెలుగులలో
ధూపం క్రమర తూలికా శయ్యపై శయనించు
మా మామ కూతురా! మణిసదనపు వాకిలి తెరువవే
మేనత్త లేపమ్మ నీ ముద్దుల పట్టినీ
ఈ నిదుర ఏలనో? చెవుడో? అలిసెనో?
పెన్నిదుర మంత్రమే వేసినది ఎవరో?
మాయావి మాధవుని వైకుంఠ వాసుని
నామాలు పదివేలు జపియింప రావమ్మా!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**తూమణి మాడత్తు చుట్రుం విళక్కెరియ**
**ధూపం కమ_ళ తుయిల్ అణై మేల్ కణ్ వళరుం**
**మామాన్ మగళే! మణి కదవం తాళ్ తిఅవాయ్!**
**మామీరవళై ఎ_ళుప్పీరో? ఉన్ మగళ్ తాన్**
**ఊమైయో ఓ అండ్రి చెవిడో అనంతలో**
**ఏమ పెరుం తుయిల్ మందిర పట్టాళో?**
**మామాయన్ మాదవన్ వైకుందన్ ఎండ్రెండ్రు**
**నామం పలవుం నవిండ్రు ఏల్ ఓర్ ఎంబావాయ్.**

# పాశురం-10

**రాగం: తోడి** **తాళం: ఆది**

నోచి స్వర్గమును సాధించ గలవమ్మా
మాటైనా పలుక వేమి తలుపులు తెరవవేమి?
తులసీ మాలాధారి నారాయణమూర్తి మనకు
కోరిన వరమిచ్చు పుణ్యమూర్తి ధన్యకీర్తి
రామాయణ యుద్ధమందు కుంభకర్ణుడు
కూలిన వేళ తన పెన్నిద్దుర నీకొసగెనో
నిదురమబ్బుల వీడి ఓ నీలవేణి నీవు
తేరుకొని వాకిలి తెరువమ్మ వ్రతమూ సేయ

**తమిళ మూలం తెలుగులిపిలో:**

**నోట్రు సువర్క్కం పుగుగిండ్ర అమ్మనాయ్!**
**మాట్రముం తారారో వాసల్ తిఱవాదార్**
**నాట్ర తు_ళాయ్ ముడి నారాయణన్ నమ్మాల్**
**పోట్ర పఱై తరుం పుణ్ణియనాల్ పండు ఒరు నాళ్**
**కూట్రత్తిన్ వాయ్ వీ_ళ్ద్న కుంబగరుణనుం**
**తోట్రుం ఉనక్కే పెరుం దుయిల్దాన్ తందానో?**
**ఆట్ర అనంద లుడైయాయ్ అరుంగలమే**
**తేట్రమాయ్ వందు తిఱవేలోరెంబావాయ్!**

# పాశురం-11

**రాగం: హుసేని** **తాళం: మిశ్రచాపు**

వేవేల గోవులకు నెలవైన గొల్లింట
అరివీర శూరులగు యదుశ్రేష్ఠ సహజాత
దోషం బెరుంగని గోపకుల సంజాత
వనజాక్షి భామినీ వనమయూర శోభినీ
నెచ్చెలులు ప్రియ సఖులు నీకొరకే వచ్చితిమి
వాకిటనే నిలిచితిమి కేశవుని కీర్తించ
జాగేలా ఈవేళా చెలువా చెల్వారగ నీ-
గాటంపు నిదురను వీడమ్మా వ్రతముసేయా!

తమిళ పాశురం తెలుగు లిపిలో:

కట్రు కఱవై కణంగళ్ పల కఱందు
సెట్రార్ తిఱల_ళియ చెండ్రు సెరు చెయ్యుం
కుట్రం ఒండ్రిల్లాద కోవలర్తం పొఱ్కొడియే
పుట్రు అరవు అల్గుల్ పునమయిలే పోదరాయ్
సుట్రత్తు తో_ళిమార్ ఎల్లారుం వందు నిన్
ముట్రం పుగుందు ముగిల్ వణ్ణన్ పేర్ పాడ
సిట్రాదే పేసాదే సెల్వ పెండాట్టి నీ
ఎట్రుక్కు ఉఱంగుం పొరుళేలోర్ ఎంబావాయ్

# పాశురం-12

**రాగం: కేదారగౌళ** **తాళం: ఆది**

కందువగు లేగలతలచి కుందుకొను ఎనుములకు
పొదుగులు పెలుకొనగ ధారలై పాలు కార
వీడెల్ల చిత్తడి యాయె! వీరగోపాల చెల్లెలా!
తెలిమంచు తడపగ మీ వాకిట నిలచినాము
దానవుడౌ లంకేశుని దండించిన రాముని పొగడ
మదికుదురు కోసమై పాడుకొన నోరార
ఇకనైనా లేవవమ్మా ఇదియేమి నిదురోయమ్మా?
అంగనల నందరిగూడి వ్రతము సేయ రావమ్మా!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**కనైత్తిళం కత్రెరుమై కండ్రుక్కు ఇరంగి**
**నినైత్తు ములై వ_ళియే నిండ్రు పాల్ సోర**
**ననైత్తిల్లం సేఱాక్కుం నఱ్ చెల్వన్ తంగాయ్**
**పనిత్తలై వీ_ళ నిన్వాసఱ్ కడై పత్రి**
**చినత్తినాల్ తెన్ ఇలంగై కోమానై చెత్ర**
**మనత్తుక్కినియానై పాడవుం నీ వాయ్ తిఱవాయ్**
**ఇనిత్తాన్ ఎ_ళుందిరాయ్ ఈదెన్న పేర్ ఉఱక్కం**
**అనైత్తు ఇల్లత్తారుం అఱిందేలోరెం పావాయ్**

# పాశురం-13

**రాగం: అఠాణా** **తాళం: రూపక**

పక్షి నోరు చీలిచి దుష్టుడౌ రాకాసుని
త్రుంచి చంపినవాని కీర్తనలు పాడగా
లోలాక్షు లెల్లరూ నోముల సీమజేరిరి
శుక్రుం డుదయించె గురుం డస్తమించె
పక్షితతి కూసేను పడతి మేలుకొమ్మా
చల్ల చల్లని కొలనిలో నీరాడక
మళ్ళీ పరుండేవో భామా, ఈ శుభవేళ
కల్లలను మాని వ్రతము సేయా రావో!

తమిళ మూలం తెలుగు లిపిలో:

పుళ్ళిన్ వాయ్ కీండానై పొల్లా అరక్కనై
కిళ్ళి కళైందానై కీర్తి మ్మై పాడి పోయ్
పిళ్ళైగళ్ ఎల్లారుం పావై కళంబుక్కార్
వెళ్ళి ఎ_ళుందు వియా_ళం ఉఱంగిట్రు
పుళ్ళుం సిలంబిన కాణ్ పోదరి కణ్ణినాయ్
కుళ్ళ కుళిర కుడైందు నీరాడాదే
పళ్ళి కిడత్తియో పావాయ్ నీ నన్ నాళాల్
కళ్ళం తవిర్ధ్న్ కలందేలోర్ ఎంబావాయ్.

# పాశురం-14

**రాగం: ఆనంద భైరవి** **తాళం: ఆది**

మీయింటి పెరటిలో తోటలోని కొలనులో
చెందామర వెల్లివిరిసే నల్లకలువ కళ్ళుమూసే
కావిరి కాషాయధారులు జపతపాల నాచరించి
మందిరపు కోవెలలో వందనమిడ వెడలినారు
మమ్ములను ముందుగానే లేపెదనని చెప్పితివీవు
నంగనాచి లేవమ్మా దొంగబుద్ధి చాలునమ్మా
శంఖమును చక్రమును పొంకముగా నొడిసిపట్టే
పంకజాక్షు పొగడుచు పాడే వ్రతమూ సేయ రావమ్మా!

తమిళ మూలం తెలుగు లిపిలో:

ఉంగళ్ పు_ళక్కడై తోట్టత్తు వావియుళ్

సెంగ_ళునీర్ వాయ్ నెగి_ళ్ద్న ఆంబల్ వాయ్ కూంబిన కాణ్

సెంగల్ పొడిక్కూరై వెణ్బల్ తవత్తవర్

తంగళ్ తిరుక్కోయిల్ సంగిడువాన్ పోదంద్రార్

ఎంగళై మున్నం ఎ_ళుప్పువాన్ వాయ్ పేసుం

నంగాయ్ ఎ_ళుందిరాయ్ నాణాదాయ్ నావుడైయాయ్

సంగోడు సక్కరం ఏందుం తడక్కైయన్

పంగయక్ కణ్ణానై పాడేలోర్ ఎంబావాయ్

# పాశురం-15

**రాగం: బేగడ** **తాళం: రూపక**

ఓసీ విలాసినివే ఎన్నాళ్ళే ఈ నిదుర?

జిల్లంటూ పిలువకుడే వనితలార వచ్చుచుంటి

వట్టి మాటలు చెప్ప బోకే మాటకారి మాకెరుకే

మాటకారులు మీ బోంట్లే! నేనే లే పోనిండే!

వేగిరమే వెలువడవే! నీకింత జాగేల?

ఎల్లరూ వచ్చితిరో? ఎంచి చూడు వచ్చితిమే!

మదకరినే దునుమాడి అరివీరుల నరికట్టే

మాయావి మాధవుని వ్రతము సేయ రావమ్మా

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**ఎల్లే ఇళం కిళియే ఇన్నం ఉఱంగుదియో**

**సిల్ ఎండ్ర_ళైయేన్ మిన్నం గైయార్ పోదరుగిండ్రేన్**

**వల్లై ఉన్ కట్టురైగళ్ పండే ఉన్ వాయ్ అఱిదుం**

**వల్లీర్గళ్ నీంగళే నానే తాన్ ఆయిడుగ**

**ఒల్లై నీ పోదాయ్ ఉనక్కెన్న వేఱుడైయై**

**ఎల్లారుం పోందారో పోందార్ పోందు ఎణ్ణిక్కోళ్**

**వల్ ఆనై కొండ్రానై మాట్రారై మాట్ర_ళిక్క**

**వల్లానై మాయనై పాడేలోర్ ఎంబావాయ్**

# పాశురం-16

**రాగం: మోహన** **తాళం: ఆది**

నాయకుడై నిలచి నందగోప నివసన

కోవెల కాపాడే కొడి స్తంభ పాలక

వాకిలి ముందటి మణి ద్వారం తెరువుమయ్యా!

ఆభీర గోపికలము అన్నెం పున్నెం ఎరుగనివారము

నీలవర్ణ మాధవుడు నిన్ననే మాటిచ్చెను

సుప్రభాత సేవకై స్తుతులెన్నో పాడెదము

మూసివుంచి ద్వారమునే మాదారి కడ్డుపడక

గడియలను తొలగించిన సాగింతుము మా వ్రతమూ

తమిళ మూలం తెలుగు లిపిలో:

నాయగనాయ్ నిండ్ర నందగోబన్ ఉడైయ

కోయిల్ కాప్పానే కొడి తోండ్రుం తోరణ

వాయిల్ కాప్పానే మణి కదవం తాళ్ తిఱవాయ్

ఆయర్ సిఱుమియ రోముక్కు అఱై పఱై

మాయన్ మణి వణ్ణన్ నెన్నలే వాయ్ నేర్ద్నాన్

తూయోమాయ్ వందోం తుయిల్ ఎ_ళ పాడువాన్

వాయాల్ మున్నం మున్నం మాట్రాదే అమ్మా నీ

నేయ నిలై కదవం నీక్కే లోర్ ఎంబావాయ్

# పాశురం-17

**రాగం:కళ్యాణి** **తాళం: ఖండచాపు**

అంబరము లన్నములే నీరే యిచ్చి

మేలొసగే నందగోపాలా మేలుకోవయ్యా

కోమలాంగులకెల్ల కోమలివి కులమణివి

మాకొజ్జబంతివి యశోదమ్మ మేలుకొమ్మా!

అంబరము చీల్చుకొని అదరి లోకాల గొల్చిన

దేవాధి దేవుడా నిదుర లేవవయ్యా!

ఆదిశేషుని రూపమా! అన్నా! బలదేవా

తమ్ముడూ నీవునూ తనిసేదే ఈ వ్రతమూ!

తమిళ మూలం తెలుగు లిపిలో:

అంబరమే తణ్ణీరే సోఱే అఱంసెయ్యుం

ఎంబెరుమాన్ నందగోబాలా ఎళుందిరాయ్

కొంబనార్క్కు ఎల్లాం కొళుందే కుల విళక్కే

ఎంబెరుమాట్టి యసోదాయ్ అఱివుఱాయ్

అంబరం ఊడ అఱుత్తు ఓంగి ఉళగు అళంద

ఉంబర్ కోమానే ఉఱంగాదు ఎ_ళుందిరాయ్

సెం పొఱ్ కళలడి చెల్వా బలదేవా

ఉంబియుం నీయున్ఉ ఱంగేలోర్ ఎంబావాయ్

# పాశురం-18

**రాగం:సావేరి** **తాళం: ఆది**

ఉన్మద గజదళ సేనలనెదిరించు

నందగోపాలుని కోడలా, నీళా

గంధ కేశపాశినీ గడియ తీయవమ్మా

నలు దెసల కుక్కుటములు కూసేను వినవమ్మా

పందిరిపై పలుమారు కోయిలలు కూయని కూసే

ఇంతులకే మేలుబంతి నీ కాంతుని పొగడి పాడి

చెందామర చేతులను గాజులు ఘల్లుమనగ

వాకిలి తెరువమమ్మ వర్ధిల్లు వ్రతమూ సేయా!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**ఉందు మద కళిట్రన్ ఓడాద తోళ్ వలియన్**

**నందగోబాలన్ మరుమగళే నప్పిన్నాయ్**

**గంధం కమళుం కుళలి కడై తిఱవాయ్**

**వందు ఎంగుం కోళి అళైత్తన కాణ్ మాధవి**

**పందల్ మేల్ పల్ కాల్ కుయిలినంగళ్ కూవిన కాణ్**

**పందు ఆర్ విరలి ఉన్ మైత్తునన్ పేర్ పాడ**

**చెందామరైక్ కైయాల్ సీరార్ వళై ఒలిప్ప**

**వందు తిఱవాయ్ మగిళ్ద్నేలోర్ ఎంబావాయ్.**

# పాశురం-19

**రాగం:షాహాన** **తాళం: ఆది**

గుత్తు దీపాలు వెలుగ పుత్తడి కాళ్ళ శయ్యపై

మెత్తటి పరుపులపైని ఒత్తిగిలి పరుండి

నెత్తావి పూదండ నీళాదేవి ఎదపై

శయనించు విశాలాక్షా! కన్నులు తెరవవయ్య!

కాటుక కలికీ! నీ ప్రియ సఖుని

ఒక్క క్షణమైనా కౌగిలిని వీడలేవా?

ఏమాత్రమైనను ఎడబాటు నోపగ లేవా?

తత్వమిది కాదమ్మా తగదిది వ్రతముసేయ!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**కుత్తు విళక్కెరియ కోట్టు కాల్ కట్టిల్ మేల్**

**మెత్తెండ్ర పంచ శయనత్తిన్ మేల్ ఏఱి**

**కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగై మేల్**

**వైత్తు కిడంద మలర్ మార్బా వాయ్ తిఱవాయ్**

**మైత్తడం కణ్ణినాయ్ నీ ఉన్ మణాళనై**

**ఎత్తనై పోదుం తుయిలెళ ఒట్టాయ్ కాణ్**

**ఎత్తనైయేలుం పిరివు ఆట్రగిల్లాయాల్**

**తత్తువం అండ్రు తగవేలోర్ ఎంబావాయ్**

# పాశురం-20

**రాగం:సెంజురుటి** **తాళం: ఆది**

ముప్పది మూడుకోట్ల అమరులను మున్నుగాచి

వెఱపును వెడలించు వెన్నుడా! వేగ లేరా!

దుష్ట శిక్షకా! శిష్ట రక్షకా! అహితాళికి

సుమనమొసగు విమలుడా నిదుర లేరా!

ఘనకుంభ కుచముల బింబాధరముల

అంబుజలోచనీ! నీలా నిదుర లెమ్మా!

ఛత్రము, చామరమూ తెమ్మా నీ కాంతునికి

కొమ్మరో కరుణిస్తే కొనసాగు మా వ్రతమూ!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**ముప్పత్తు మూవర్ అమరర్క్కు మున్ సెండ్రు**

**కప్పం తవిర్క్కుం కలియే తుయిల్ ఎ_ళాయ్**

**సెప్పం ఉడైయాయ్ తిఱల్ ఉడైయాయ్ సెట్రార్క్కు**

**వెప్పం కొడుక్కుం విమలా తుయిల్ ఎ_ళాయ్**

**సెప్పెన్న మెన్ ములై చెవ్వాయ్ చిఱు మరుంగుల్**

**నప్పిన్నై నంగాయ్ తిరువే తుయిల్ ఎ_ళాయ్**

**ఉక్కముం తట్టొళియుం తందు ఉన్ మణాళనై**

**ఇప్పోదే ఎమ్మై నీరాట్టేలోర్ ఎంబావాయ్**

# పాశురం-21

**రాగం: నాదనామక్రియ** **తాళం: మిశ్రచాపు**

పాత్ర నుంచగనే పొంగారి పొరలునటుల
వాలెముగ* పాలొసగే వేవేల గోతతిని
తొడరు నందగోప తనయా, మేల్కొనవయ్య
దీన బాంధవా! దేవా! జగముకావగ
తెలివి గొనవయ్య రవితేజ! తెలవారె
పగవారు బలముడిగి పదరి† నీ వాకిలిని
ఆరడిగా వచ్చి నీ కడ ఊరడిల్లినటుల
పోటీగ వచ్చి మేము నిను పొగిడేదే ఈ వ్రతమూ!

(*వాలెము = నిరంతరము,అవశ్యము; †పదరు = త్వరపడు)

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**ఏట్ర కలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప**
**మాట్రాదే పాల్ సొరియుం వళ్ళల్ పెరుం పసుక్కళ్**
**ఆట్రప్ పడైత్తాన్ మగనే అఱివుఱాయ్**
**ఊట్రం ఉడైయాయ్ పెరియాయ్ ఉలగినిల్**
**తోట్రమాయ్ నిండ్ర సుడరే తుయిల్ ఎళాయ్**
**మాట్రార్ ఉనక్కు వలి తొలైందు ఉన్ వాసఱ్ కణ్**
**ఆట్రాదు వందు ఉన్ అడి పణియుమా పోలే**
**పోట్రియాం వందోం పుగళ్న్దేలోర్ ఎంబావాయ్**

# పాశురం-22

**రాగం:యమునాకళ్యాణి** **తాళం: మిశ్రచాపు**

విశాలమౌ భువిని మహరాజు లభిమాన

భంగమై వచ్చి నీ పర్యంకమును జేర

సంఘటితమైనటుల బృందముగ వచ్చితిమి

కింకిణీ నాదముల తామరస నేత్రా!

కెంజాయ కనుదోయి తెరచి చూడవేమయ్య?

రవిసోము లిరువురు ఉదయించినటుల

నీ దయా దృక్కులను మాపై సారించవయ్య

మాకున్న శాపముల తొలగించు ఈ వ్రతమూ!

తమిళ మూలం తెలుగు లిపిలో:

అంగణ్ మా ఞాలత్తు అరసర్ అబిమాన

భంగమాయ్ వందు నిన్ పళ్ళి కట్టిల్ కీళే

సంగం ఇరుప్పార్ పోల్ వందు తలైప్పెయ్దోం

కింగిణి వాయ్చ్చ చెయ్ద తామరై పూప్ పోలే

సెంగణ్ సిఱు చ్చిఱిదే ఎమ్మేల్ విళియావో

తింగళుం ఆదిత్తనుం ఎళుందాఱ్ పోల్

అం కణ్ ఇరండుం కొండు ఎంగళ్ మేల్ నోక్కుదియేల్

ఎంగళ్ మేల్ శాపం ఇళిందేలోర్ ఎంబావాయ్

# పాశురం-23

**రాగం:బిలహరి** **తాళం: ఆది**

వానకారు కొండగుహలో ఒద్దికగా నిదురించే
మేలిమి సింగమే మేలుకొని మేను చాచి
నిద్దపు జూలు విదలి దిక్కులే పిక్కటిల్ల
గర్జనలు సేసి గుహనుండి వెడలెడి

మృగరాజు వోలెనే మృగరాజమధ్య నీవు

శయనాగారము నుండి వెలువల కేతెంచి

భాసుర సింహాసనమున ఆసీనుడవై

కార్యము నెరపి కరుణించు వ్రతము సేయ!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**మారి మలై ముళైంజిల్ మన్ని కిడందు ఉఱంగుం**

**సీరియ సింగం అఱివుఱ్ఱు తీ విళిత్తు**

**వేరి మయిర్ పొంగ ఎప్పాడుం పేర్న్దు ఉదఱి**

**మూరి నిమిర్న్దు ముళంగి పుఱప్పట్టు**

**పోదరుమా పోలే నీ పూవైప్పూ వణ్ణా ఉన్**

**కోయిల్ నిండ్రు ఇజ్జనే పోందరుళి కోప్పుడైయ**

**సీరియ సింగాసనత్తు ఇరుందు యాం వంద**

**కారియం ఆరాయ్న్దు అరుళేలోర్ ఎంబావాయ్**

# పాశురం-24

**రాగం: సింధుభైరవి** **తాళం: ఆది**

అలనాడు లోకాల కొలిచిన అడుగులకు ప్రణతి

వారధి గట్టి లంక గెలిచిన వీరునికి ప్రణతి

చెలగి శకటుని కాల తన్నిన చెలువునకు ప్రణతి

దూడ వత్సాసురుని దునిమిన తెలివికిని ప్రణతి

కొండగొడుగుగాను ఎత్తిన గుణమునకు ప్రణతి

వైరిగణమునణచే నీ చక్రమునకు ప్రణతి

ఎన్నెన్ని రీతులో పొగడి నిను గొలువ

నేడు మేమొచ్చితిమి నీమంపు వ్రతము సేయ

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**అండ్రు ఇవ్వులగం అళందాయడి పోట్రి**

**సెండ్రంగు తెన్నిలంగై సెట్రాయ్ తిఱల్ పోట్రి**

**పొండ్ర చగడం ఉదైత్తాయ్ పుగళ్ పోట్రి**

**కండ్రు కుణిల్ ఆవెఱిందాయ్ కళల్ పోట్రి**

**కుండ్రు కుడైయాయ్ ఎడుత్తాయ్ గుణం పోట్రి**

**వెండ్రు పగై కెడుక్కుం నిన్ కైయిల్ వేల్ పోట్రి**

**ఎండ్రెండ్రుం సేవగమే ఏత్తి పఱై కొళ్వాన్**

**ఇండ్రు యాం వందోం ఇరంగేలోర్ ఎంబావాయ్**

# పాశురం-25

**రాగం: బేహాగ్** **తాళం: ఆది**

ఒకతె సుతుడై జనియించి, నడిరేయి
వేరొకతె ఒడిలోన మరుగై పెరుగగ
కినుకను బూని వధింపగ జుచిన
వరుసకు మామగు కంసుని కడుపును
చిచ్చై కాల్చిన శౌరీ, నిను
శరణని వచ్చితిమి వరములు పొందగ
శ్రీకర సుందర రూపము కొలిచీ
వెతలను తీర్చే వ్రతము సేయగ

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**ఒరుత్తి మగనాయ్ పిఱందు ఓర్ ఇరవిల్**
**ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర**
**తరిక్కిల్లానాగి తాన్ తీంగు నినైంద**
**కరుత్తై పిళైప్పిత్తు కంజన్ వయిట్రిల్**
**నెరుపెన నిండ్ర నెడుమాలే ఉన్నై**
**అరుత్తిత్తు వందోం పఱై తరుదియాగిల్**
**తిరుత్తక్క సెల్వముం సేవగముం యాం పాడి**
**వరుత్తముం తీర్న్దు మగిళ్న్దేలోర్ ఎంబావాయ్**

# పాశురం-26

**రాగం: కుంతలవరాళి** **తాళం: ఆది**

మాధవ! మణివర్ణ! మార్గశిర స్నానమాడగ

వ్రత విధాన క్రమమున వరములడగ వచ్చితిమి

జగము లెల్లా కంపించేటి

పాలను పోలిన పాంచజన్యముకు

సాటైన శంఖములు ఒసగవయ్యా మాకు

ఘనమైన తప్పెటలు పల్లాండు పాడగను

కోల దీపమ్ములు కేతన వితానము

వటపత్ర శాయియే వరములొసగు ఈ వ్రతమూ

తమిళ మూలం తెలుగు లిపిలో:

మాలే మణివణ్ణా మార్గళి నీరాడువాన్

మేలైయార్ సెయ్వనగళ్ వేండువన కేట్టియేల్

ఞాలత్తై ఎల్లాం నడుంగ మురల్వన

పాల్ అన్న వణ్ణత్తు ఉన్ పాంజ సన్నియమే

పోల్వన సంగంగళ్ పోయ్ప్పాడుడైయనవే

సాల పెరుం పఱైయే పల్లాండు ఇసైప్పారే

కోల విళక్కే కొడియే విదానమే

ఆలిన్ ఇలైయాయ్ అరుళేలోర్ ఎంబావాయ్

# పాశురం-27

**రాగం: పూర్వీకళ్యాణి** **తాళం: మిశ్రచాపు**

పాపాత్ముల కరుణించే గోవిందా నీకీర్తిని
పాడి భజించుటే మాకు ఘన సన్మానము
నాడే పొగడంగ నీస్తుతులు పాడంగ
సూడిగములు జుమికీలు తోడి చెవ్వాకులును
పాదగములు భుజకీర్తులు ముదమార ధరియింతుము
కొత్త చీరలుగట్టి క్షీరాన్న పాయసముల
ముంచిన నేతిధార మోచేతి జారువరకు
కూడి భుజించగ వేడుకగా ఈ వ్రతమూ!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**కూడార్రై వెల్లుం సీర్ కోవిందా ఉందన్నై**
**పాడి పఱై కొండు యాం పెఱుం సమ్మానం**
**నాడు పుగళుం పరిసినాల్ నంద్రాగ**
**చూడగమే తోళ్ వళైయే తోడే సెవి పూవే**
**పాడగమే ఎండ్రనైయ పలగలనుం యాం అణివోం**
**ఆడై ఉడుప్పోం అదన్ పిన్నే పాఱ్ చోఱు**
**మూడ నెయ్ పెయ్దు ముళంగై వళి వారక్**
**కూడి ఇరుందు కుళిర్న్దేలోర్ ఎంబావాయ్**

# పాశురం-28

**రాగం: కాంభోజి** **తాళం: ఆది**

గోవులను మేత కొఱకై కానలకు తోలువారం

జ్ఞానమే లేనట్టి యాదవ కులమున

జనియించి ధన్యులమైతిమి పుణ్యమేది చేసితిమో

కొఱతేమి లేనట్టి గోవిందా! నీతోటి

మాకున్న బంధమికను కాదన్న తొలగేనా?

నీమహిమ లెరుగక  ప్రేమార గారమున

రాకొట్టి పిలిచితిమి పొరబాటు మన్నించి

పరమాత్మ కృపతోడ వరమొసగు వ్రతముసేయా!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**కఱవైగళ్ పిన్ సెండ్రు కానంసేర్ధ్ను ఉణ్బోం**

**అఱివు ఒండ్రుం ఇల్లాద ఆయ్క్ కులత్తు ఉందన్నైప్**

**పిఱవి పెఱుందనైప్ పుణ్ణియం యాం ఉడైయోం**

**కుఱై ఒండ్రుం ఇల్లాద కోవిందా ఉందన్నోడు**

**ఉఱవేల్ నమక్కు ఇంగు ఒళిక్క ఒళియాదు**

**అఱియాద పిళ్ళైగళోం అన్బినాల్ ఉందన్నై**

**సిఱు పేర్ అళైత్తనముం సీఱి అరుళాదే**

**ఇఱైవా నీ తారాయ్ పఱైయేలోర్ ఎంబావాయ్**

# పాశురం-29

**రాగం: మధ్యమావతి** **తాళం: మిశ్రచాపు**

తెలవారగానే వచ్చితిమి నీ సేవకై

నీ మంగళ చరణములే మాకు శరణములు

కొలువ మా గోప కులమందు జనియించి

గొల్లలము మాసేవల నొల్లనంటు పోరాదు

ఇమ్ముగ వరమొసగే ఇలవేల్పువు గోవిందా

ఎటులైన ఏడేడు జన్మలకు సైదోడుగ

నీవే మా బంధువై నిన్నే మేమర్చించగ

కడతెంచి మా కోర్కెలు కైవల్యమిడు ఈ వ్రతమూ!

తమిళ మూలం తెలుగు లిపిలో:

సిట్రం సిఱు కాలే వందు ఉన్నై సేవిత్తు

పొట్రామరై అడియే పోట్రుం పొరుళ్ కేళాయ్

పెట్రం మేయ్తుణ్ణుం కులత్తిల్ పిఱందు నీ

కుట్రు ఏవల్ ఎంగళై కొళ్ళామల్ పోగాదు

ఇట్రైప్ పఱై కొళ్వాన్ అండ్రు కాణ్ గోవిందా

ఎట్రైక్కుం ఏళ్ ఏళ్ పిఱవిక్కుం ఉన్ తన్నోడు

ఉట్రోమే ఆవోం ఉనక్కే నాం ఆట్చెయ్వోం

మట్రై నం కామంగళ్ మాట్రే లోర్ ఎంబావాయ్

# పాశురం-30

**రాగం: సురుటి** **తాళం: మిశ్ర చాపు**

పాల కడలిని పవళించు మాధవుని కేశవుని

చంద్రాననలు చేరి చెలువార కొలువగా

విల్లిపుత్తూరునందు విమలామణి విరిబోణి

శ్రీకమల సుమహారి భట్టు సుపుత్రి గోదా చెప్పిన

ముప్పది పాశురములను ముదమార విడువక

పాడి భజించువారు పరమాత్ముని దయతోడ

ధన్యులై ధనధాన్య సంవృద్ధి పొందేరు

జగతికే హితముగూర్చే జయప్రదము ఈ వ్రతమూ!

**తమిళ మూలం తెలుగు లిపిలో:**

**వంగ కడల్ కడైంద మాదవనై కేసవనై**

**తింగళ్ తిరుముగత్తు సేయ్ ఇ_ళైయార్ సెండ్రు ఇఱైంజి**

**అంగ పఱై కొండ ఆట్రై అణి పుదువై**

**పైంగమల తణ్ తెరియల్ పట్టర్ పిరాన్ కోదై-సొన్న**

**సంగత్ తమి_ళ్ మాలై ముప్పదుం తప్పామే**

**ఇంగు ఇప్పరిసురైప్పార్ ఈరిరండు మాల్ వరై తోళ్**

**సెంగణ్ తిరుముగత్తు చెల్వ తిరుమాలాల్**

**ఎంగుం తిరువరుళ్ పెట్రు ఇన్బుఱువర్ ఎంబావాయ్.**